# వేటు

టి.లలితాప్రసాద్

చిగురించే వొక్క కొమ్మా రాలింది. ఇన్నాళ్ల నా సేవకి ఫలితంగా వొక్క గొడ్డలి వేటు పడింది. కాళ్లు విరిగి దుంగయి నేలకూలాను....

చాలాకాలం క్రితం మా వూర్నుంచీ నన్నిక్కడికి తెచ్చారు. ఆ కుటుంబమంటే నాకూ ఎంతో ప్రేమ. వాళ్ల చిన్నారి పాపతో సమానంగా పెంచారు. పాప వచ్చీరాని నడకతో పడుతూ లేస్తూ నా దగ్గరికి వచ్చేది. నా చిన్నారి చేతులతో ఆడుతూ ఎంతో ఆనందించేది. ప్రతీ ఉదయం వాళ్లమ్మ తులసమ్మకి మొక్కి వెళుతూ నా తల నిమిరేది. 'అమ్మాలింకా లేవనేలేదు. నువ్వప్పుడే లేచావా?' అన్నట్టుండేది!

అమ్మలు బడికి వెళ్లడం నాకింకా గుర్తు. మొదటి రోజు అమ్మని విడిచి వెళ్ళనని మొండికేసింది. పెరట్లోకి వచ్చి నా వెనక నుంచుంది. వాళ్లమ్మమ్మ వెతికి వెతికి పట్టుకొని లాక్కెళ్లింది. ఆ వేళ చాలా మంచి రోజని ఆమె పట్టుదల.



అమ్మానాన్నలతో ఎంత ఆడినా ప్రతీ సాయంత్రం నీరెండలో మెరిసే ఆకుల్ని కళ్లుమూస్తూ తెరుస్తూ గమనించడం అమ్మలు సరదా. పాదాలు ఎత్తి వాటిని పీకాలని చూసేది. ఆ యత్నంలో కిందపడి ఏడ్చేది. వాళ్లమ్మ ఒక్క పరుగున వచ్చి ముద్దాడి ఎలాగో లోపలికి తీసికెళ్ళేది. తనకి అందలేదని నాపై కోపగించుకుని దూరంగా ఉండేది.

పండగలప్పుడు అమ్మల్ని చూసి తీరాలి. చక్కటి గౌను, ముద్దొచ్చే రెండు పిలకలతో బొమ్మలా ఉండేది. పక్కింటి నుంచి వచ్చే స్నేహితులతో వచ్చి నా చిన్నారి నీడలోనే గుళ్లు కట్టేది. గాలివాలున నా చేతులతో పిలకల్ని తాకడం బాగా గుర్తు.

అమ్మలు చదువుల తల్లి. మంచి డాక్టర్ని చేయాలని వాళ్ల నాన్నగారు అంటూండేవారు. ఈ విషయంలో ముసలామెతో నిత్యం వాదనలే అందరికీ. అమ్మలు టెన్త్ ఫస్ట్ క్లాసులో ప్యాసయింది. ఆ రోజు సాయంత్రం తన స్నేహితులతో కలిసి నా నీడలో చిన్న పార్టీ చేసుకుంది. వాళ్లంతా వెళ్లాక చాపలు తీస్తూ అందని ఆకులవైపు చూస్తూ, రేపట్నుంచీ కాలేజీకి వెళుతున్నట్టు చెప్పింది. నేనంటే ఎంతో అభిమానం తనకు. నా ఆనంద భాష్పాలుగా ఎండుటాకులు రాలాయి.

ప్రతీరోజూ నాతో ఆడే ఉడతలు, పిచికల దండు అమ్మలు కోసం తెగ వెతికేవి. ఓ రోజు మధ్యాహ్నాం ఓ పిచిక ముండ వాళ్ల వంటింటి దగ్గరికి వెళ్లింది. అంతా భోజనాలు చేస్తున్నారు. తనని అమ్మలు పట్టించుకోలేదని పిచిక కోపంతో రివ్వున తిరిగి వచ్చి నా చేతుల మీద వాలింది. చాలాసేపు మౌనంగా ఉండిపోయింది. కానీ అమ్మలుకి దాని గోడు ఎలా తెలుస్తుంది?! ఆ ఇంటి పెరట్లో మాకు ఎంతో హాయిగా ఉండేది. నా పక్కనే అరటి,మందార,సన్నజాజి, సపోటా ఎందరో ఉండేవారు. అదో స్వర్గం మాకు.

అమ్మలు కాలేజిలో చేరింది. చారడేసి కళ్లూ పరికిణీ వోణీతో కుందనపు బొమ్మలా ఉండేది. ప్రతీ సాయంత్రం వాళ్లమ్మగారు దిష్టి తీసేది. ఆదివారాలు స్నేహితులతో కలిసి నా నీడనే చదువులు. తనని ఏడిపించాలని గాలివాలున తలవంచి ఆకులు రాలిస్తే గుండ్రంగా తిరుగుతూ తనని చేరే వాటికి నవ్వేది. కానీ రాసేప్పుడు పుస్తకాల మీద పడితే ఎంతో కోపం! పుస్తకాల మీద నుంచీ వాటిని తొలగిస్తూ తంతానన్నట్టు చూసేది!

వారాలు, నెలలు, సంవత్సరాలూ గడిచాయి. అమ్మలు పెళ్లీడుకి వచ్చింది. చుట్టాల అబ్బాయినే చేసుకోవాలని ముసలావిడ పట్టుబట్టింది. మనలో మనమే ఇచ్చి పుచ్చుకుంటే బంధుత్వం బలీయమవుతుందని ఆమె వాదన. చిన్నా చితక ఉద్యోగస్తుడికి ఇచ్చి, వీలయితే కట్నం బాధనీ తప్పించుకోవాలని అమ్మలు తండ్రి అభిప్రాయంట. ఇలా రోజుల తరబడీ చర్చలు సాగాయి. అమ్మలు మాత్రం ఒకరిద్దరు స్నేహితులతోనో, వొంటరిగానో మేడ మీద కాలక్షేపం చేస్తూండేది.

వారంతా ఒక నిర్ణయానికి వచ్చేలోగా ఊర్నుంచి అమ్మలు మావయ్య వచ్చాడు. తను తెచ్చిన సంబంధం చేయాలని మొండికేశాడు. అమ్మలు నాన్నగారికి అతడంటే గొప్ప చికాకు.

"అలాగే... డాక్టర్ని చేద్దామంటే ముసలావిడకి చెప్పి అడ్డుపడ్డావు.... ఇప్పుడీ సంబంధం వొహటి..." అంటూ విసుక్కున్నాడు.

"బావగారూ....లేనిపోని అభాండాలేస్తున్నారు"

"లేకపోతే ఏమిటయ్యా......"

ఇలా వాదోపవాదాలు రెండు మూడు రోజులు జరిగాయి. అమ్మలు మాత్రం అవేవి పట్టించుకోకుండా చక్కగా నా చేతులకి తాళ్లు వేలాడదీసి ఉయ్యాల వూగుతోంది ఉదయం, సాయంత్రాలు!

ఆఖరికి అమ్మలు ఇష్టాయిష్టాలతో పనిలేనట్టు మావయ్య తెచ్చిన సంబంధాన్నే ఖాయం చేయాల్సి వచ్చింది.

పిల్లాడు బాగానే వున్నాడు. ఉద్యోగస్తుడునూ. మొత్తానికి ముసలావిడ పంతం ఈసారీ నెగ్గింది. అయితే కట్నం అంతగా కోరలేదు కనుక అమ్మలు తండ్రి సంతోషించారు.

అమ్మలు పెళ్లయింది. సువిశాలమైన పెరట్లో భోజనాలు ఏర్పాటు చేశారు. నా నడుముకే తాళ్లు బిగించి పెద్ద పెద్ద షామియానాలు వేశారు. ఊహించని విధంగా అమ్మలు భర్తతో పాటు నా కాళ్ల దగ్గరి కుర్చీలోనే ఉన్నారు! నా ఆనందానికి అంతే లేదు. చిగురుటాకులు రాల్చాను. ఆ తర్వాత నాలుగో రోజునే అమ్మలు అత్తారింటికి వెళ్లింది.

ఆ రోజు మధ్యాహ్నం భోజనాల తర్వాతే ప్రయాణం. అత్తారింటికి వెళ్లబోతూ నాతో చెప్పాలనేమో నా దగ్గరికి వచ్చింది. నాకు మాటలు రావు. బాధతో తనకీ మాటలు రాలేదు. కావలించుకుని ఏడ్చింది. ఎంతోసేపు అలా ఉండిపోయింది.

బయట నుంచి ముసలావిడ పిలుపుకి వొక్కసారిగా తేరుకుంది. వెళుతూ నా నీడని దాటి చేత్తో తాకింది. నా కన్నీరు తుడిచినట్లయింది. భుజం మీదకి జారిపడిన ఉడుత అమ్మలు వొళ్లోకి దూకింది. పిచికలు గొంతు చించుకున్నాయి. వీధి గుమ్మం గోడ మీదకి వెళ్లి వాలాయి. నేను కదలలేను!

అమ్మలు ఆరోగ్యం మరింత క్షీణించింది. భగవంతుడు మంచి వాళ్లకే ఇలా ఎందుకు చేస్తాడో?! క్రమేపీ ఊరంతా ఆటోలూ, లారీలు, ఫ్యాక్టరీల పొగ కమ్మేసింది. నా ఊపిరీ నిలిచిపోతోంది. అమ్మలు జబ్బుకి కారణం ఇప్పటికిగానీ అర్థంగాలేదు. ఇక్కడే ఇలా ఉంటే నగరాలలో ఇంకెలా ఉన్నాయోననే ఆలోచనలో పడ్డాను.

అమ్మలు లేని ఇల్లు బోసిపోయింది. ఎప్పుడూ నవ్వుతూ పాడుతూ తిరుగుతూండే స్నేహితురాలిని పిచికలు, ఉడతల దండుతో జ్ఞాపకం తెచ్చుకోవడమే పనయింది మాకూ. అమ్మలు జడలో నవ్వే మందారం దిగులు పెట్టుకుంది.

మూడేళ్ల తర్వాత అమ్మలు తన జూనియర్‌తో వచ్చింది. ఇంటికి వసంతం వచ్చింది. అందరి ముఖాలపై మళ్లీ ఆనందం కన్పించింది. ఒకప్పుడు నా నీడలో ఉయ్యాలలూగిన అమ్మలు తన చిన్నారితో వూగడం కన్నుల పండుగగా ఉంది. పిల్ల ఏడిస్తే వచ్చీరాని జోలపాటలతో బుజ్జగించేది. ఆ చిన్నారి మరీ ఏడిచి అమ్మలుకి కోపం తెప్పించేది. నాకూ నా పిల్లలు గుర్తొచ్చేవారూ. పిల్లలంతా ఇంతేనేమో!

ఇలా ఉండగా ఒకరోజు ఉదయాన్నే డాక్టర్ని పిలిపించారు. ఇల్లంతా హడావుడిగా ఉన్నారు. పిల్లదానికి అమ్మవారు వచ్చిందని గోడు పెట్టింది. అమ్మలు ఎంతో బాధపడింది. పిల్లని రక్షించమని కోరింది. నన్ను నేను చీల్చుకుని నా రెమ్మలు, నా చిన్నారుల్ని చీల్చి ఇచ్చాను. అమ్మలు కంటే నా చిన్నారి ముఖ్యం కాదనే అనుకున్నాను. దేవుడు కరుణించాడు. రెండు మూడు రోజుల తర్వాత నా చిగురుకొమ్మల ఆకులు రాసిన ఫలితం దక్కింది. నా స్నేహితులంతా గర్వించారు. పిల్లదానికి జ్వరం తగ్గి గండం గట్టెక్కిందని అనుకున్నారు. నా ఆనందానికి అంతే లేదు. మరో వారం రోజులకి అమ్మలు తన చిన్నారితో మళ్లీ వెళ్లిపోయింది.

అమ్మలు పెళ్ళికి, ఇతరత్రా అయిన ఖర్చులకీ వెరసి ఎంతో అప్పయింది. అది తీరాలంటే ఇల్లు బాగు చేయించి అమ్మేయడమో, కొంత భాగం అద్దెలకీయడమో చేయాలని అమ్మలు మావయ్య సలహా ఇచ్చాడు. ముసలావిడ అందుకు సరే అంది.

అమ్మలు నాన్నగారు పలుకుబడి ఉపయోగించి డబ్బు తెచ్చి ఇల్లు బావు చేయించారు. కానీ అందులో భాగంగా పెరట్లో మమ్మల్ని నిర్దాక్షిణ్యంగా నరికేయడం సహించలేకపోయాను. సపోటా పడిపోయినపుడు నా గుండె తరుక్కుపోయింది. భగవంతుడిని ప్రార్థించాను. నేనూ కూలిపోయేలోగా అమ్మల్ని కడసారి చూడాలని.

భగవంతుడు నా ప్రార్థన విన్నాడు. అదే సాయంత్రం అమ్మలు దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. నా జోలికి ఎవరూ రాలేదు. ఇల్లు కొత్త రూపు ధరించింది. నేనూ కొద్ది కొద్దిగా చుట్టుపక్కలంతా చూడగల్గుతున్నాను.

క్రమేపీ ఇళ్ల కట్టడాలు ఎక్కువైనాయి. చిన్న చిన్న ఫ్యాక్టరీలు ఊళ్లోకి వచ్చాయి. నా స్నేహితులు ఉడతలు, పిచికలూ రాక తగ్గించాయి. ఎప్పుడో గానీ ఒక్క పిచికా రావడం లేదు. ఇటు రావాలంటే వాటికే భయం పట్టుకుంది. పైగా ఈ వీధిలో కుర్రాళ్ల 'క్యాట్‌బాల్'తో వాటిని తరమడం ఆటగా చేసుకోవడం వాటికి ప్రాణభీతి పట్టుకుంది.

రోజులు గడిచే కొద్దీ మా బంధువులు, స్నేహితుల సంఖ్య తగ్గుతోంది. సాయంత్రమయ్యేసరికి ఫ్యాక్టరీల పొగ కమ్మి పిల్లలకి దుర్భరంగా తయారైంది. చిగురుటాకులు మొగ్గతో మసిబొగ్గవుతూండటం చూడలేకపోతున్నాను. ఇంకా ఎన్నాళ్లో యిలా బతకడం?!

చేతులు విరుగుతున్నాయి. వర్షాలు లేవు. సూరీడు మరీ విజృంభిస్తున్నాడు. మా ఉసురు తగిలి గ్రహణం పట్టకమానదని మావాళ్లే ఎవరో శపిస్తున్నారు. నా చిన్నారులూ, తావెలూ, మొలకలూ చూస్తుండగానే మాయమవుతున్నాయి.

ఓ రోజు ఉదయాన్నే ఇంటి ముందు ఆటో ఆగింది. ఆ ఇంటి ఆనందానికి నెలవైన అమ్మలు వచ్చింది. చాలా నీరసంగా ఉంది. ఏదో జబ్బు చేసిందని అంటున్నారు. ఇల్లంతా దిగులుగా ఉన్నారు. చాలా కాలం తర్వాత ఆ ఇంటికి డాక్టర్ రావడం గమనించాను. అమ్మలుకి ఏమైందీ ఎవరూ తేల్చలేకపోతున్నారు. చేతులూ విరుగుతూ నేనూ మొండిగా మారుతున్నాను.

అమ్మలు ఆరోగ్యం మరింత క్షీణించింది. భగవంతుడు మంచి వాళ్లకే ఇలా ఎందుకు చేస్తాడో?! క్రమేపీ ఊరంతా ఆటోలూ, లారీలు, ఫ్యాక్టరీల పొగ కమ్మేసింది. నా ఊపిరీ నిలిచిపోతోంది. అమ్మలు జబ్బుకి కారణం ఇప్పటికిగానీ అర్థంగాలేదు. ఇక్కడే ఇలా ఉంటే నగరాలలో ఇంకెలా ఉన్నాయోననే ఆలోచనలో పడ్డాను. ఇక్కడా ఎక్కడో ఏ ఒక్క ప్రాంతమో బాగుందేమో!

పరిస్థితులు ఎంతో మారిపోయాయి. మిగిలిన నా చేతులకీ శక్తి నశించింది. నన్ను నమ్ముకున్న తీగెలూ మాడి బొగ్గయ్యాయి. అమ్మల్ని చూడ్డానికి నేనే ఎలాగో మిగిలాను. కానీ అమ్మలే కనబడటం లేదు.

ఓ రోజు అంతా ఉదయాన్నే నిద్ర లేచారు. అమ్మలు లేవలేదు. డాక్టర్ వచ్చి చూశారు. అప్పటికే ఆమె పోయిందని తేల్చారు. నా మీద పిడుగుపడినా బాగుండుననిపించింది. తర్వాత కొద్ది రోజులకే నా గుండె పగిలింది. ఓ గొడ్డలి వేటు నన్ను శాశ్వతంగా క్రిందకి తోసింది. కాళ్లు విరిగిపడ్డాను. దుంగగా మారాను. బహుశా దానిపై కూర్చొని 'చిట్టి అమ్మలు' చదువుకుంటుందేమో!

## పాఠక దర'హాసం'

* ఓ కవిగారికి ఓ ఇద్దరు పాఠకులు దొరికారు. వారితో అన్నాడు.

"నా కవిత్వం విని ఇప్పటికి 99,998 మంది వాంతులు, విరోచనాలు, కీళ్లనొప్పులతో బాధపడుతూ పోయారు. మీరిద్దరుకూడా శ్రద్ధగా విన్నారంటే నా పేరు గిన్నిస్ బుక్‌లోకి చేరిపోతుంది. దయచేసి నా 'ప్రార్థన' మన్నించండి"

-భాస్కరుని వెంకట దుర్గాప్రసాద్, నందివెలుగు, గుంటూరు జిల్లా.

* తల్లి: 'అది' మీ నాన్న రాసిన ఉత్తరం... దాన్ని నువ్వు చదవకూడదు. ఇలాతే!

కొడుకు: అలాగా...ఇదిగో ఉత్తరం. నువ్వే చదువు. నేనే వింటాను.

తల్లి: ???!!!

-యు. చిట్టిబాబు, కొత్తగూడెం కాలరీస్

* "బాబూ! నువు ఇంటినుంచి వెళ్లి పోయినప్పటినుంచీ నీకోసం అప్పారావు, వుల్లారావు, రామారావు, సుబ్బారావులు అందరూ బెంగపడి మంచం పట్టారు. వాళ్లు నిన్నేమీ అనరు. కనుక, నువు ఎక్కడున్నా వెంటనే ఇంటికి రా!" పత్రికా ప్రకటనను చదివి వినిపించాడు గుమాస్తా.

"ఏంటయ్యా ఇది! ఎవరైనా కనిపించకపోతే వారి తల్లితండ్రులు, అన్నతమ్ములు, తాతలో మంచం పట్టారని రాస్తారు గాని వీళ్లెవరయ్యా! అంతా కొత్త వాళ్లలా వున్నారు?" అడిగాడు సందేహంగా సంపాదకుడు.

"కాదుసార్! వీళ్లందరూ ఆ వ్యక్తికి అప్పులిచ్చిన వారు!!" చెప్పాడు చల్లగా గుమాస్తా.

-వై. మురళీకృష్ణ, ఒంగోలు.

* "అయ్యగారేటీ!?...ఇంట్లో గోచీ పెట్టుకుని తిరుగుతున్నారు?" అడిగాడు నౌకరు గుమాస్తాను.

" ఏంలేదులే. ఆయనకు ఏదో గిరిజన గ్రామానికి బదిలీ అయిందట. అందుకని ఇప్పటినుంచీ అలవాటు చేసుకుంటున్నారు." చెప్పాడు గుమాస్తా.

* రోగి: అయ్యా! డాక్టరుగారూ!! నా జబ్బు తగ్గిపోయింది. నన్ను డిశ్చార్జి చెయ్యండి.

డాక్టరు: అదేంటోయ్! అప్పుడేనా నీకు ఇంకా జబ్బు తగ్గలేదు.

రోగి: లేదు డాక్టర్. పక్క పేషెంటు బిల్లు చూడగానే నా జబ్బు తగ్గిపోయింది.

-శిష్టా అగ్ని హోత్రశర్మ, రామచంద్రాపురం, ప.గో.జిల్లా.

**అన్ని కోరికలు తీర్చే అద్భుత ఉంగరం**

మా సిద్ధ వుంగరమును ధరించినా, దగ్గర వుంచుకున్నా మీరు కోరుకున్న స్త్రీ, పురుషుడు మీ పాదాక్రాంతులు కాగలరు. వ్యాపార లాభం, కోర్టు వ్యాజ్యములలో జయం, పరీక్షలలో కృతార్థత, కోరుకున్న వివాహం, గృహచ్ఛిద్రముల నుంచి విముక్తి, ఋణ విమోచన జరిగి మీకు ఆనందమును యిచ్చును. కొద్దిరోజులపాటు ఈ సిద్ధ వుంగరం ఉచితంగా పంపిణీ చేయబడును.

**CHANDDI ASHRAM (K/38)**
**MARIA BARITH (Gaya)**